# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక






| సంపుటి : 01 | సంచిక : 86 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం, 22 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4 |
|---|---|---|---|---|




## బుగులు వేంకటేశ్వరస్వామి

# బ్రహ్మోత్సవాలు షురూ

**చిల్పూరు, మన చౌరాస్తా :** గుట్టలోని శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో 2026 బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, సతీమణి జడ్పీ సీఈవో మాధురి షాతో కలిసి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక వైభవంతో, భక్తుల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే దేవస్థానం పరిధిలో భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, త్రాగునీరు, రద్దీ నియంత్రణ మరియు ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఆలయ ఈవో శ్రీమతి లక్ష్మీ ప్రసన్న , ఆలయ అర్చకులు, దేవస్థానం కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలను అరికట్టాలి

- ‘బాల్య వివాహ ముక్త భారత్’ ప్రచార రథం ప్రారంభించిన కలెక్టర్




2 లో




# ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడమే లక్ష్యం

■ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయ ఆధునీకరణ ద్వారా వలసలను తగ్గించి, ఆర్థిక స్థిరత్వాన్ని పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కార్యక్రమం గ్రామీణ శ్రేయస్సు, స్థితిస్థాపకత కార్యక్రమని కలెక్టర్ రిజ్వాన్ బాషా తెలిపారు. గ్రామీణ సమృద్ధి మరియు స్థితిస్థాపకత కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విస్తారమైన అవకాశాలను సృష్టించి తద్వారా వలసలను తగ్గించడం, గ్రామీణ మహిళలు, యువ రైతులు, గ్రామీణ యువత, సన్నకారు, చిన్న రైతులు, భూమిలేని కుటుంబాలపై దృష్టి పెట్టడం,మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించడం, ఆర్థిక సహాయం అందించడం తదితర కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య అభివృద్ధి అంతరాన్ని తగ్గించడమే లక్ష్యంగా మొదటి దశలో 5 జిల్లాలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయగా...అందులో దక్షిణ భారత దేశం నుంచి కేవలం జనగామ జిల్లా ఎంపిక కావడం విశేషమని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్రం నుండి ఎషియాన్ డెవలప్మెంట్ బ్యాంకు, బోష్టన్ కన్సల్టేన్సీ ప్రతినిధులు సోమవారం జిల్లాలో ఉన్న స్థితి గతులను అధ్యయనం చేసేందుకు వచ్చారు. ముందుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను ఛాంబర్ లో మర్యాద పూర్వకం గా కలిశారు.

అనంతరం వ్యవసాయ, మార్కెటింగ్, హ్యాండ్లూమ్, పరిశ్రమలు, డిఆర్డీఏ తదితర శాఖలకు సంబందించిన అధికారులతో కలెక్టరెట్ లోని మినీ కాన్ఫెరెన్స్ హల్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్. .. ముందుగా జిల్లా ఆవిర్భావం, భౌగోళిక పరిస్థితులు అలాగే వివిధ శాఖల ద్వారా అమలు అవుతున్న కేంద్ర, రాష్ట్ర పథకాల పురోగతి గురించి ప్రతినిధులకు వివరించారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులు కూడా తమ పరిధిలో కేంద్ర, రాష్ట్ర పథకాలని ఏవిధం గా అమలు చేస్తున్నారనే అంశాలను తెలుపగా .. ఇంకా పురోగతి కి కావలిసిన సహకారాలను ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 5 రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన కేంద్ర బృందం క్షేత్ర స్థాయి పరిశీలనలు చేసి జిల్లా లో వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పథకాలను అవగతం చేసుకొని, మరింత పురోగతికి కావలిసిన సలహా, సూచనలను తెలియజేయనున్నారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఎషియాన్ డెవలప్మెంట్ బ్యాంకు, బోష్టన్ ప్రతినిధులు సునయ్ కీమ్ ( ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ) అపర్ణ, హర్షద్, ఆనంద్, అంకిత్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# 'బాల్య వివాహ ముక్త భారత్' ప్రచార రథం ప్రారంభించిన కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, స్కోప్ స్వచ్ఛంద సంస్థ (సొసైటీ ఫర్ ప్రోగ్రెసివ్ యాక్షన్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఎడ్యుకేషన్) సంస్థల సహకారంతో నిర్వహిస్తున్న 'బాల్య వివాహ ముక్త భారత్' ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, వాటి నిర్మూలన కోసం ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, సమాజం సమష్టిగా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సిగ్నేచర్ క్యాంపెయిన్‌లో పాల్గొని సంతకం చేశారు. ఈ "బాల్య వివాహ ముక్త భారత్" ప్రచార రథం జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాలు ఎక్కువగా ఉన్న సుమారు 50 గ్రామాలు, హాట్‌స్పాట్ ప్రాంతాలు మరియు ఆసుపత్రి పరిసరాలలో, కాలనీల్లో పర్యటిస్తూ, ప్రజలకు బాలల హక్కులు, బాల్య వివాహ నిరోధక చట్టం, ఇతర బాలల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు, చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ (1098) పై విస్తృత ప్రచారం చేస్తుంది. కార్యక్రమం ముగింపులో బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి కోదండరాములు మాట్లాడుతూ, బాల్య వివాహ నిర్మూలనలో ప్రభుత్వం-స్వచ్ఛంద సంస్థలు-సమాజం కలిసి పని చేస్తేనే శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించే దిశగా ఈ ప్రచార రథం ఒక కీలక అడుగుగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కోదండరాములు, లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారి కుమారస్వామి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, SCOPE NGO ప్రతినిధి మనోజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్లు సంపత్, రాజు, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ రవికుమార్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శేఖర్, సఖి సెంటర్ నిర్వాహకురాలు రేణుక, జిల్లా మల్ల మహిళా సాధికారత యూనిట్ కోఆర్డినేటర్ శారద, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ సుధ, అలాగే డీసీపీయూ, చైల్డ్ హెల్ప్‌లైన్, వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.



# మార్కెట్ల అభివృద్ధికి కృషి చేయాలి

**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ల ఫోరం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని గచ్చిబౌలిలోని వారి నివాసంలో కలిసి రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల సమస్యలు, మార్కెట్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకోవలసిన నిర్ణయాలను వివరించారు. అదేవిధంగా రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ సురేందర్ కుమార్‌ను కలిసి పెండింగ్ లో ఉన్న ఔట్ సోర్స్ (తాత్కాలిక ఉద్యోగుల) జీతాలు త్వరగా ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఏఎంసీ చైర్మన్ల ఫోరం అధ్యక్షుడు గంగా రెడ్డి (నిజామాబాద్), గౌరవ అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి (గడ్డి అన్నారం), ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్ (మేడ్చల్), ఉమ్మడి జిల్లాల AMC చైర్మన్లు పుష్పా రెడ్డి (కూకట్ పల్లి), బనుక శివరాజ్ యాదవ్ (జనగామ), చెందుపట్ల రాజిరెడ్డి (పరకాల), రాణి రవీందర్ (కమలాపూర్), నల్లా అండాలు శ్రీరామ్ (కోడకండ్ల), శ్వేతా వెంకట్ (చేర్యాల), రమేష్ (మద్దూర్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రజాల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా లోని వివిధ ప్రాంతాల ప్రజలు ప్రజావాణిలో అందచేసిన ఆర్జీలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డి.ఎస్. వెంకన్న తో కలిసి అదనపు కలెక్టర్ ప్రజల వద్ద నుంచి ఆర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై ప్రజలు అందజేసి, దరఖాస్తులను పరిశీలించి , త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తుల పై సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసి అందజేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజావాణిలో మొత్తం 78 ఆర్జీలు స్వీకరించామని ఆయన తెలిపారు. ప్రజావాణిలో జిల్లా పరిపాలన అధికారి సిహెచ్. శ్రీకాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్జీదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వారి ఇంటి ముందు చావు డప్పు కొడుతాం..



**జనగామ, మన చౌరాస్తా :** చిటకోడూరు, గానుగుపహడ్ బ్రిడ్జి ల నిర్మాణం కోసం జైలుకు పోయిన ఉద్యమకారులు బాల్నే ఉమాపతి గౌడ్, రావుల రఘు గౌడ్, రాజు, కర్ల యెలందర్ రెడ్డితో పాటు సాధన సమితి కన్వీనర్ యాసారపు కరుణాకర్ సోమవారం కోర్టు పేషీకి హజరయ్యారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ ఉద్యమకారులను జైలుకు పంపడంలో ఉన్న శ్రద్ధ శాశ్వత బ్రిడ్జి పనులు చేయడానికి లేదన్నారు. ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం మీద ప్రజలకు తెలియ చేసి ప్రజలతో కలిసి కొమ్మూరి, ధన్వంతి ఇండ్లను ముట్టడి చేసి చావు డప్పు కొడతామని హెచ్చరించారు.

# దోమలను నివారణకు చర్యలు చేపట్టాలి




**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని మూడో వార్డులో దోమల సమస్య నివారణ కోసం చర్యలు చేపట్టాలని మోరీల్లలో పేరుకుపోయిన పుడిక చెత్త చెదారాన్ని తొలగించాలని మున్సిపల్ మేనేజర్ గజ్జల రాములును కోరారు. ఈ మేరకు సోమవారం వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సిపిఎం శాఖ కార్యదర్శి గుండు శశిరేఖ, మహిళా సంఘం నాయకురాలు మలిపేల వాణి, నాయకులు బూడిది రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**